# గర్భిణీ స్త్రీలు శక్తి, భలాన్ని ఇచ్చే పౌష్టిక ఆహారాన్ని తీసుకోవాలి



(పి.ఎం.ఎస్.ఎం.ఎ)ప్రోగ్రాం లో గైనకాలజిస్ట్ మౌనికారెడ్డి

**బ్రహ్మంగారిమఠం,జూలై09.అక్షర టైమ్స్:–** గర్భిణీ స్త్రీలు కడుపుతో ఉన్న సమయంలో బలవర్ధకమైన ఆహారాన్ని తీసుకోవాలని గైనకాలజిస్ట్ మౌనికారెడ్డి సూచించారు .ప్రతినెల 9వ తారీఖున స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు నిర్వహిస్తున్న ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ (పి.ఎం.ఎస్.ఎం.ఎ) ప్రోగ్రాం లో భాగంగా స్థానిక డాక్టర్ సంపత్ కుమార్ ఆహ్వానం మేరకు గర్భిణీ స్త్రీలకు పరీక్షలు నిర్వహించేందుకై కడపలోని ధ్రువ హాస్పిటల్ నుంచి స్వచ్ఛందంగా గైనకాలజిస్ట్ డాక్టర్ మౌనికారెడ్డి బుధవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి విచ్చేసి గర్భవతులకు పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు ముఖ్యంగా రక్తహీనతను పెంపొందించేందుకై ఐరన్ మాత్రలు వాడాలని,ఇవి మనం తిను ఆహారంలోకి బెండకాయలను చేర్చుకోవాలని,అలాగే బెల్లంతో తయారు చేయు వేరుశనగ ముద్దలను తినాలని సూచించారు. అలాగే పాలు,గుడ్లు,ఆకుకూరలు ఎక్కువగా తీసుకోవాలని ఆమె తెలియజేశారు.ఏదైనా సమస్యలు వచ్చిన వెంటనే స్థానిక వైద్యశాలకు వచ్చి డాక్టర్ సలహాతో మందులను తీసుకోవాలని ఆమె సూచించారు.అలాగే స్థానిక డాక్టర్ సంపత్ కుమార్ గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారమైన గుడ్డును ఉచితంగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక పీహెచ్సీ డాక్టర్ సంపత్ కుమార్,హెల్త్ అసిస్టెంట్లు మాధవ, వెంకటరెడ్డి, సిహెచ్వోలు,ఆశ వర్కర్లు,మఠం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




www.akshratimes.com
తెలుగు దినపత్రిక
అక్షర టైమ్స్
మా అక్షరం ప్రజల పక్షం
కర్నూలు, నంద్యాల జిల్లా
వైయస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లా


# ప్రజా సమస్యలపై తక్షణమే చర్యలు చేపట్టండి

సర్వసభ్య సమావేశంలో జడ్పీటీసీ మాచిరెడ్డి రవికుమార్ రెడ్డి

తాగునీరు, వైద్యం, విద్యుత్, ఓటర్ల జాబితా సవరణ తదితర అంశాలపై సమీక్ష






**వేంపల్లె,జూలై09.అక్షర టైమ్స్:–** మండలంలోని ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని జడ్పీటీసీ మాచిరెడ్డి రవికుమార్ రెడ్డి సూచించారు. గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయ సభాభవనంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో వివిధ శాఖల అధికారులు తమ శాఖల పురోగతి నివేదికలను సమర్పించారు. తాగునీటి సరఫరా, పారిశుధ్యం, డ్రైనేజీలు, వీధి దీపాలు, ఆరోగ్య సేవలు, సీజనల్ వ్యాధుల నివారణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి సమస్యలను పరిష్కరించాలని ప్రజాప్రతినిధులు కోరారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు, మౌలిక సదుపాయాలపై మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జోయల్ వెస్లీతో జడ్పీటీసీ ఆరా తీశారు. వేంపల్లె మండలం నియోజకవర్గంలోనే అత్యధిక జనాభా కలిగిన మండలమని, వైద్యం కోసం వచ్చే ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని సూచించారు. సీజనల్ వ్యాధుల నివారణకు అవసరమైన చర్యలు చేపట్టి ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని ఆరోగ్య శాఖ అధికారులను కోరారు. గత ఆరు నెలలుగా విద్యుత్ శాఖలో రెగ్యులర్ ఏఈ లేకపోవడంతో రైతులు, విద్యుత్ వినియోగదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొంటూ, ఈ సమస్యను జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని జడ్పీటీసీ రవికుమార్ తెలిపారు. ఉపాధి హామీ పనుల్లో ఎలాంటి అవకతవకలు చోటుచేసుకోకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పాఠశాలలు, బహిరంగ ప్రదేశాల్లో అసాంఘిక కార్యకలాపాలను అరికట్టేందుకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని ఎస్ఐ తాహిర్ హుస్సేన్‌కు సూచించారు. ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో అర్హత కలిగిన ఓటర్ల పేర్లు చేజారకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తహసీల్దార్ శివశంకర్ రెడ్డికి జడ్పీటీసీ సూచించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ శివశంకర్ రెడ్డి మాట్లాడుతూ, మండలంలో ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ దాదాపు 70 శాతం మేర పూర్తికావస్తోందని తెలిపారు. ఓటు తొలగింపుపై ఎలాంటి అపోహలకు లోనుకాకుండా, ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు గడువులోపు ఎన్యూమరేషన్ పత్రాలను పూర్తి చేసి బీఎల్వోలకు అందజేయాలని కోరారు. లేనిపక్షంలో ముసాయిదా ఓటర్ల జాబితాలో పేరు నమోదు కాకపోయే అవకాశం ఉందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఎంపీడీవో కుళాయమ్మ, డిప్యూటీ ఎంపీడీవో రమణయ్య, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# వీరబ్రహ్మేంద్రస్వామి మఠం నుంచి గర్భిణీ స్త్రీలకు అన్న ప్రసాదం



**బ్రహ్మంగారిమఠం,జూలై09.అక్షర టైమ్స్:–** ప్రముఖ పుణ్యక్షేత్రమైన బ్రహ్మం స్వామి మఠం నుంచి బుధవారం గర్భిణీ స్త్రీలకు ఉచితంగా అన్న ప్రసాదాన్ని పంపిణీ చేయడం జరిగింది. ప్రతి నెల 9వ తారీఖున జరుగు ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ లో భాగంగా స్థానిక ప్రాథమిక వైద్య కేంద్రానికి వచ్చు గర్భిణీ స్త్రీలకు మఠం మఠాధిపతులు శ్రీ వీరధర్మజ వెంకటాద్రి స్వామి వారి ఆదేశాల మేరకు ఉచితంగా అన్నదాన కార్యక్రమం గత కొంతకాలంగా నిర్వహించడం జరుగుతుంది. గ్రామాల నుంచి హెల్త్ చెకప్ కు వచ్చిన గర్భిణీ స్త్రీలు సమయానికి ఇంటికి పోలేక పోవడాన్ని గుర్తించిన మఠం యాజమాన్యం ఈ అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఈ అన్నదానం నిర్వహించడంపై పలువురు గర్భిణీ స్త్రీలు మఠాధిపతులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సంపత్ కుమార్ హెల్త్ అసిస్టెంట్లు మాధవ,వెంకటరెడ్డి, ఏం ఎల్ హెచ్ పి లు,ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు,మఠం సిబ్బంది కిరణ్,అనిల్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ కార్యక్రమంలో సమర్థ నాయకత్వం సురేష్ ఆధ్వర్యంలో ఓటర్లు వెరిఫికేషన్ వేగవంతం

ఓటర్ల వెరిఫికేషన్ లోచురుకైన సచివాలయ సిబ్బందిని అభినందించిన: జి డి ఓ సురేష్






గ్రామపంచాయతీ డెవలప్మెంట్ ఆఫీసర్ సురేష్

**ఆదోని,జూలై09.అక్షర టైమ్స్:–** ఆదోని మండలం పెద్ద తుంబళం గ్రామంలో ఎస్ ఐ ఆర్ కార్యక్రమంలో భాగంగా 4వ వార్డులో ఓటర్ల వెరిఫికేషన్ పక్రియను గ్రామ డెవలప్మెంట్ అధికారి సురేష్ ఆధ్వర్యంలో సమర్థవంతంగా నిర్వహించారు. గ్రామ సచివాలయం సిబ్బంది ఇంటింటికి వెళ్లి ఓటర్లు వివరాలను క్షుణ్ణంగా పరిశీలిస్తూ, అవసరమైన నమూనాలను స్వీకరిస్తూ పారదర్శకంగా విధులు నిర్వహించారు. ప్రతి అర్హుడైన ఓటరు వివరాలు సక్రమంగా నమోదు అయ్యేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడమైనది. ఈ సందర్భంగా గ్రామ డెవలప్మెంట్ అధికారి సురేష్ మాట్లాడుతూ, ఎన్నికల ప్రక్రియలో ఓటరు జాబితా అత్యంత కీలకమని, ప్రతి ఓటరు వివరాలు ఖచ్చితంగా నమోదు కావడం ప్రజాస్వామ్యం బలోపేతానికి దోహదపడుతుందని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఆ సౌకర్యం కలగకుండా సిబ్బంది బాధ్యతాయతశీగా పనిచేయాలని సూచిస్తూ, ప్రతి దశను నిబంధనల ప్రకారం పూర్తి చేయాలని ఆదేశించారు. ఓటర్ల వెరిఫికేషన్ ప్రక్రియ చాకచక్యంగా, క్రమశిక్షణతో నిర్వహించిన గ్రామ సచివాలయం సిబ్బందిని గ్రామ డెవలప్మెంట్ అధికారి సురేష్ ప్రత్యేకంగా అభినందించారు. వారి సేవ భావం, సమయపాలన, ప్రజలతో మర్యాదపూర్వక వ్యవహార శైలి ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుందని కొనియాడారు. ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడంలో సచివాలయ వ్యవస్థ కీలక పాత్ర పోషిస్తుందని. ఇది స్ఫూర్తితో ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయం సిబ్బంది ఓటర్లు తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ సిక్స్ హామీల అమలు ఎప్పుడు?

పెండింగ్ హామీలను వెంటనే అమలు చేయాలి

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి డిమాండ్



**వేంపల్లె,జూలై09.అక్షర టైమ్స్:–** సూపర్ సిక్స్ హామీలలో అమలు కాకుండా పెండింగ్‌లో ఉన్న హామీలను ఎప్పటి నుంచి అమలు చేస్తారో ముఖ్యమంత్రి స్పష్టం చేయాలని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం వేంపల్లిలో నిర్వహించిన మీడియా సమావేశంలో తులసి రెడ్డి మాట్లాడుతూ.. గత ఎన్నికల్లో కూటమి పార్టీలు అధికారంలోకి రావడానికి సూపర్ సిక్స్ హామీలు ప్రధాన కారణమని అన్నారు. ఈ హామీలను నమ్మి ప్రజలు ఓట్లు వేసి కూటమికి అధికారం అప్పగించారని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయినా నిరుద్యోగ భృతి, ఆడబిడ్డ నిధి, 50 ఏళ్లకే సామాజిక పెన్షన్ వంటి ప్రధాన హామీలు అమలు కాలేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల విషయంలో మాట తప్పుతోందని తులసి రెడ్డి ఆరోపించారు. కూటమి పార్టీలు అధికారంలోకి వస్తే ప్రతి నిరుద్యోగికి నెలకు రూ.3 వేల చొప్పున నిరుద్యోగ భృతి అందిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడి 25 నెలలు గడిచినా ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా చెల్లించలేదని అన్నారు. అలాగే 19 నుంచి 59 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న మహిళలకు నెలకు రూ.1,500 ఆర్థిక సాయం అందిస్తామని చెప్పిన ఆడబిడ్డ నిధి పథకం కూడా అమలు కాలేదన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, ముస్లిం మైనారిటీలకు 50 ఏళ్లకే పెన్షన్ ఇస్తామని ఇచ్చిన హామీని కూడా ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం మాదిరిగా కూటమి ప్రభుత్వం కూడా ప్రజలకు ఇచ్చిన హామీల విషయంలో మాట తప్పవద్దని తులసి రెడ్డి హెచ్చరించారు. ఆగస్టు 1వ తేదీ నుంచి పెండింగ్ బకాయిలతో సహా నిరుద్యోగ భృతి, ఆడబిడ్డ నిధి, 50 ఏళ్లకే పెన్షన్ పథకాలను అమలు చేయాలని తులసి రెడ్డి డిమాండ్ చేశారు.

# బీసీలతో బంతాట బూమరాంగ్




బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ల అంశంలో మొత్తానికి సర్కార్ వారి సరదా తీరింది. మనసులో నిత్యం ఏదైనా తలిస్తే పైనుంచి దేవతలు దాన్నే తథాస్తు అంటారని పెద్దలు అంటూ ఉంటారు. అదేవిధంగా బీసీలపై రేవంత్ సర్కార్ మనసులో ఏం పెట్టుకొని రిజర్వేషన్ల పెంపుపై కసరత్తు చేసిందో, అదే నిజమైంది. వాస్తవానికి 20 నెలలుగా కాంగ్రెస్ సర్కార్ రాష్ట్రంలో వేస్తున్న కుప్పిగంతులను చూసి చాలామంది బీసీలు క్షేత్రస్థాయిలో ఆశలు పెట్టుకున్నారు. దశాబ్ద కాలంగా తెలంగాణ ఆర్థికవ్యవస్థ పునాదిలో జరిగిన మౌలికమైన మార్పుల వల్ల గ్రామీణ సమాజంలో పలువర్గాల ఆకాంక్షల్లో కూడా గతానికి భిన్నమైన నూతనత్వం వచ్చింది. అందులో భాగంగానే రాజకీయాల్లో క్రియాశీలక భాగస్వామ్యాన్ని, అధికారిక పదవుల్లో వాటాను అందిపుచ్చుకోవాలనే చలనశీలత కూడా ఇతర వర్గాలతో పాటు బీసీ సామాజిక వర్గాల్లోనూ బాగా బలపడింది. రాష్ట్ర సామాజిక వ్యవస్థ ఆలోచనల్లో జడత్వానికి చిల్లులు పడి, యథాతథ స్థితి నుంచి కొంతైనా ముందుకు పాకాలనే పెనుగులాట బలహీనవర్గాలతో పాటు అన్ని సామాజిక వర్గాల్లోనూ స్పష్టంగా కనపడుతున్నది. ఏడు దశాబ్దాల కాలంలో కంటే కొంత భిన్నంగా కదులుతున్న గ్రామీణ తెలంగాణ ధోరణిలో సంభవించిన నూతన దృక్పథం వల్ల పల్లె రాజకీయాల్లోనూ ప్రాతినిధ్య పట్టుదల కోసం అందరూ పరుగులు తీస్తున్నారు. ఈ భావోద్వేగాలతోనే రేవంత్ ప్రభుత్వం చెలగాటమాడి చేతులు కాల్చుకున్నది. విపక్షంలో ఉన్న సందర్భాల్లో అనేక విధాలైన హామీలను రాజకీయ పార్టీలు ఇవ్వడం సహజంగా జరిగేదే. కానీ, రెండేండ్ల కిందట జరిగిన తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ హామీల చుట్టూ ప్రచారాన్నే కాదు గ్యారెంటీనీ ఇంటింటికీ ఇచ్చింది. అయితే అధికార కాంగ్రెస్ పార్టీ 420 హామీల్లో ఆడుతున్న నాటకాలకు, బీసీ రిజర్వేషన్ల పెంపు హామీ చుట్టూ చేస్తున్న విన్యాసాలకు మధ్య ఉద్వేగపూరితమైన వ్యత్యాసం ఉన్నది. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ల అంశం 50 శాతం పైగా ప్రజల తాజా భావోద్వేగాలతో పాటు బీసీయేతర సామాజికవర్గాల ఆలోచనలపైన సైతం తీవ్రమైన ప్రభావాన్ని చూపింది. బీసీ రిజర్వేషన్ల పెంపు ప్రక్రియను రేవంత్ సర్కార్ సామాజిక దృష్టికోణంతో పరిష్కార ప్రయత్నంగా ముందుకు తీసుకెళ్లకుండా, అలవాటైన కురచ బుద్ధితో రాజకీయ లబ్ధి కోసమే సాగదీసి వివాదాస్పదం చేసేసింది. దీనివల్ల రిజర్వేషన్ల అమలు సంక్లిష్టంగా మారి సామాజిక సామరస్యానికి సవాల్‌గా మారింది. దేశంలో ఇంతలా సంకుచితంగా, అవివేకంగా, అహంకార ధోరణితో సున్నితమైన రిజర్వేషన్ల అంశంతో ఇష్టారాజ్యంగా వ్యవహరించిన దిక్కుమాలిన సర్కార్ మరేదీ ఉండదేమో? హైకోర్టు స్టే ఇవ్వడానికి ముందురోజు వరకు రాష్ట్ర సర్కారు లేడికి లేచిందే పరుగన్నట్టుగా గ్రామాల్లో, మండల, జిల్లా కేంద్రాల్లో అధికారుల ద్వారా చేసిన హంగామా, స్థానిక సంస్థల ఎన్నికల శంఖారావం పూరిస్తూ ఊరూరా హస్తం పార్టీ నేతలు చేసిన రాద్ధాంతం అంతా ఇంతా కాదు. దీంతో నిజంగానే ఎన్నికలు వస్తాయేమోనని నమ్మిన చాలామంది ద్వితీయ శ్రేణి నాయకులు విచిత్రమైన మానసిక భావోద్వేగ స్థితిలోకి వెళ్లిపోయారు. ఎన్నికల్లో జడ్పీటీసీ స్థానానికి తలపడాలని తపన పడుతున్న నాకు తెలిసిన ఒక నాయకుడికి కోర్టు స్టే ఇస్తుందని చెప్పినా నమ్మకుండా తన భూమి డాక్యుమెంట్లతో అప్పు కోసం ఆసాముల చుట్టూ చక్కర్లు కొట్టాడు. మానవ సమాజ పరిణామక్రమమే అవకాశాల వెతుకులాటలో విస్తరించింది. మనిషి ఆశాజీవి. అంతేకాదు, అవకాశాలకు సుదీర్ఘకాలం దూరంగా మెలిగిన వర్గాలకు అందుబాటులో ఏదైనా ఉందనితోస్తే వేగంగా అందిపుచ్చుకోవడానికి ఆరాటపడటం సహజ మానసికస్థితినే కదా..! కానీ, చివరికి నమ్మిన బీసీలే కాదు, ఎన్నికల కలలు కన్న వర్గాలన్నీ ఉసూరుమన్నాయి. ఇప్పుడు మళ్లీ ఎన్నికలు ఎప్పుడు నిర్వహించినా గ్రామాల్లో గందరగోళమే తప్ప అన్నివర్గాల ప్రజల ఇష్టపూర్వక భాగస్వామ్యం మాత్రం ఉండకపోవచ్చు. సర్కారే మరుగుజ్జు మానసిక స్థితిలో ఉంటే సకలజనులను ఎలా సమస్యల వలయంలో పడేస్తుందో రేవంత్ ప్రభుత్వం నిరూపించింది. తాజాగా నమ్మిన బలహీన వర్గాల పరిస్థితి తెలంగాణ కవి చెరబండరాజు 'తీసుకున్న ఓట్లన్నీ మావి.. తీరా మా బతుకే ఎండమావి' అని తన కవిత్వంలో అన్నట్టుగా మారింది. అయితే, ఇలా అన్నివర్గాల ఆవేదనకు కారణమెవ్వరంటే కసాయిని నమ్మిన గొర్రెల సామెతే సమాధానంగా స్ఫురిస్తుంది కదా? విపక్షంలో ఉన్నప్పుడే చాలా స్పష్టంగా రాష్ట్రాలకు రిజర్వేషన్లు అడిగిన వారిని ఉరి తీయాలని డిమాండ్ చేసిన రేవంత్ లాంటి పాలకుడు బీసీల రిజర్వేషన్లు పెంచే ప్రయత్నం చిత్తశుద్ధితో చేస్తాడని నమ్మడమూ మూర?త్వమే కదా? అసలు రాష్ట్రంలోనే కాదు, భారతదేశ సామాజిక చరిత్రను యథాతథస్థితిలో ఉంచడానికో లేక వీలైతే వెనక్కి నడిపించడానికో కాంగ్రెస్ పార్టీ తన సర్వశక్తులూ ధారపోస్తుంది కానీ, పురోగతి కోసం ఒక్క చెమట బొట్టు కూడా ఖర్చుచేయదు. అందుకే, నెహ్రూ మంత్రిమండలి నుంచి అంబేద్కర్ బయటకొస్తూ బలహీనులకు సాధికారత ఇవ్వకపోయినా నష్టం లేదు కానీ, వారిని నిత్యం సమస్యల సంకెళ్లతో బంధించి ఉంచాలనే ప్రయత్నమే దారుణమనీ, అదే విధానంగా ఉన్న కాంగ్రెస్ దేశానికి పెద్ద ప్రమాదం అని పూర్తిగా విశ్వసించే రాజీనామా చేస్తున్నానని అన్నారు. అలాంటి కాంగ్రెస్‌ను తమిళనాడు వలె వదిలించుకోవాలే కానీ, తగిలించుకొని తెలంగాణ నిత్యం తన్నించుకుంటుండటమే ఆవేదనాభరితం. ఏదేమైనా బీసీ రిజర్వేషన్ల పెంపు కసరత్తు విధానంలో అధ్వాన్నంగా వ్యవహరించడమే కాకుండా బీఆర్ఎస్‌నూ బద్నాం చేసే ఎత్తులేసిన రేవంత్ సర్కార్ తీరా తానే బొక్కబోర్లా పడ్డది.

# తమ ప్రతిభను ప్రపంచ నలుమూలలకు చాటాలి

పీయూసీ పూర్తి చేసిన విద్యార్థులకు ఇంజినీరింగ్ బ్రాంచీల కేటాయింపు

ఆర్కేవ్యాలీ డైరెక్టర్ ప్రొఫెసర్ జి. విజయ్ ప్రకాష్






**వేంపల్లె,జూలై9.అక్షర టైమ్స్:–** ఆర్‌జీయూకేటీ ఒంగోలు, ఆర్కేవ్యాలీ క్యాంపస్‌లలో పీయూసీ పూర్తి చేసిన విద్యార్థులకు ఇంజినీరింగ్ బ్రాంచీలను కేటాయించారు. ఆర్కేవ్యాలీ క్యాంపస్ సెంట్రల్ లైబ్రరీలో సోమవారం ఒంగోలు క్యాంపస్ విద్యార్థులకు, మంగళవారం ఆర్కేవ్యాలీ క్యాంపస్ విద్యార్థులకు ఇంజినీరింగ్ బ్రాంచీలను కేటాయించినట్లు డీన్ (అకాడెమిక్స్) ప్రొఫెసర్ రమేష్ కైలాష్ తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ (సీఎస్ఈ), ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ (ఈసీఈ), ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ (ఈఈఈ), సివిల్, మెటలర్జికల్ అండ్ మెటీరియల్స్ ఇంజినీరింగ్ (ఎంఎంఈ), మెకానికల్, కెమికల్ అనే ఎనిమిది ఇంజినీరింగ్ విభాగాల్లో విద్యార్థులు పీయూసీలో సాధించిన మార్కులు, రిజర్వేషన్ నిబంధనలు, వారు ఇచ్చిన ఆప్షన్ల ఆధారంగా బ్రాంచీలను కేటాయించినట్లు వివరించారు. ఈ కార్యక్రమాన్ని ఆర్కేవ్యాలీ డైరెక్టర్ ప్రొఫెసర్ జి. విజయ్ ప్రకాష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తమకు కేటాయించిన ఇంజినీరింగ్ విభాగాల్లో ప్రావీణ్యం సాధించి, తమ ప్రతిభను ప్రపంచ నలుమూలలకు చాటాలని సూచించారు. భారతదేశ అభివృద్ధితో పాటు దేశ రక్షణలో తమవంతు పాత్రను సమర్థవంతంగా పోషించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఇంజినీరింగ్ విభాగాల అధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## మరో షాకిచ్చిన ఎయిర్ ఇండియా! ప్రయాణికులు తప్పని ప్రయాణ కష్టాలు





మధ్యప్రాచ్య ఉద్రిక్తతలు, అధిక జెట్ ఇంధన ధరలు, గగనతల ఆంక్షల కారణంగా ఎయిర్ ఇండియా తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటోంది. ఈ పరిస్థితుల నేపథ్యంలో జూలై వరకు సుమారు 100 విమాన సర్వీసులను తగ్గించాలని నిర్ణయించింది. ప్రధానంగా అంతర్జాతీయ మార్గాల్లో ఈ కోతలు అమలవుతాయి. మధ్యప్రాచ్యంలో కొనసాగుతున్న ఉద్రిక్తతలు, పెరుగుతున్న జెట్ ఇంధన ధరలు, గగనతల ఆంక్షల ప్రభావంతో ఎయిర్ ఇండియా భారీ ఒత్తిడిని ఎదుర్కొంటోంది. ఈ పరిస్థితుల నేపథ్యంలో జూలై వరకు దేశీయ, అంతర్జాతీయంగా దాదాపు 100 విమాన సర్వీసులను తగ్గించాలని సంస్థ నిర్ణయించింది. ఎయిర్ ఇండియా సీఈఓ, మేనేజింగ్ డైరెక్టర్ క్యాంప్‌బెల్ విల్సన్ ఉద్యోగులకు పంపిన సందేశంలో ఇప్పటికే ఏప్రిల్, మే నెలల్లో కొన్ని విదేశీ సర్వీసులను తగ్గించినట్లు తెలిపారు. ప్రస్తుతం పరిస్థితులు మరింత క్లిష్టంగా మారడంతో, జూన్, జూలై నెలల్లో కూడా అదనపు కోతలు అమలు చేయాల్సి వస్తోందని చెప్పారు.ఎయిర్ ఇండియా ప్రస్తుతం రోజుకు సుమారు 1,100 విమానాలను నడుపుతోంది. అయితే యూరప్, ఉత్తర అమెరికా, ఆస్ట్రేలియా, సింగపూర్ వంటి కీలక అంతర్జాతీయ మార్గాల్లో కార్యకలాపాలను తగ్గించనుంది. ముఖ్యంగా మధ్యప్రాచ్య ఘర్షణల కారణంగా కొన్ని గగనతలాలు మూసివేయబడటంతో విమానాలను ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా నడపాల్సి వస్తోంది. దీనివల్ల ప్రయాణ సమయం పెరగడమే కాకుండా ఇంధన వినియోగం కూడా భారీగా పెరిగింది. జెట్ ఇంధన ధరలు కూడా విమానయాన రంగానికి పెద్ద సవాలుగా మారాయి. ఏప్రిల్ 24తో ముగిసిన వారంలో ప్రపంచ సగటు జెట్ ఇంధన ధర బ్యారెల్‌కు 179.46 డాలర్లకు చేరుకుంది. ఫిబ్రవరి చివరిలో ఇది 99.40 డాలర్లుగా ఉండగా, కేవలం కొన్ని వారాల్లోనే దాదాపు 80 శాతం పెరిగింది. ఈ పెరుగుదల నష్టాల్లో ఉన్న ఎయిర్ ఇండియాపై మరింత భారంగా మారింది. మార్చి 31, 2026తో ముగిసిన ఆర్థిక సంవత్సరానికి ఎయిర్ ఇండియా గ్రూప్ సుమారు రూ.22,000 కోట్ల నష్టాన్ని నమోదు చేసినట్లు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఖర్చులను నియంత్రించేందుకు, నిర్వహణను స్థిరీకరించేందుకు విమానాల కోత తప్పనిసరి అయిందని సంస్థ భావిస్తోంది. ప్రయాణికులకు, ఉద్యోగులకు కలిగిన అసౌకర్యంపై సంస్థ విచారం వ్యక్తం చేసింది. మధ్యప్రాచ్య పరిస్థితులు త్వరలో సాధారణ స్థితికి చేరుకుని, ముఖ్యంగా హోర్ముజ్ జలసంధి మళ్లీ పూర్తిగా తెరుచుకుంటే కార్యకలాపాలు తిరిగి సాధారణ స్థితికి వచ్చే అవకాశం ఉందని సంస్థ ఆశాభావం వ్యక్తం చేసింది.

## కార్ల దిగుమతులపై 'ట్రంప్ టారిఫ్' బాంబు అమెరికా నిర్ణయంతో ప్రపంచ వాణిజ్యంలో అలజడి!



అమెరికా యూరోపియన్ యూనియన్ మధ్య వాణిజ్య యుద్ధం మరోసారి తీవ్రరూపం దాల్చింది. ఉమ్మడి వాణిజ్య ఒప్పందానికి విరుద్ధంగా యూరప్ నుండి దిగుమతి అయ్యే కార్లు, ట్రక్కులపై సుంకాలను 25 శాతానికి పెంచుతున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటన చేశారు. ఈ నేపథ్యంలో, తమ ప్రయోజనాలను కాపాడుకోవడానికి అన్ని మార్గాలనూ తెరిచి ఉంచుతామని యూరోపియన్ యూనియన్ శనివారం (మే 2, 2026) హెచ్చరించింది.అమెరికా యూరోపియన్ యూనియన్ మధ్య వాణిజ్య యుద్ధం మరోసారి తీవ్రరూపం దాల్చింది. ఉమ్మడి వాణిజ్య ఒప్పందానికి విరుద్ధంగా యూరప్ నుండి దిగుమతి అయ్యే కార్లు, ట్రక్కులపై సుంకాలను 25 శాతానికి పెంచుతున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటన చేశారు. ఈ నేపథ్యంలో, తమ ప్రయోజనాలను కాపాడుకోవడానికి అన్ని మార్గాలనూ తెరిచి ఉంచుతామని యూరోపియన్ యూనియన్ శనివారం (మే 2, 2026) హెచ్చరించింది. గత ఏడాది కుదిరిన ఒప్పందం ప్రకారం, అమెరికా పారిశ్రామిక ఉత్పత్తులపై సుంకాలను నిలిపివేయడానికి, వ్యవసాయ ఉత్పత్తులకు కోటాలను అమలు చేయడానికి ఈయూ అంగీకరించింది. దీనికి ప్రతిగా, యూరోపియన్ ఉత్పత్తులపై సుంకాన్ని 15 శాతం వద్దే ఉంచుతామని అమెరికా హామీ ఇచ్చింది. అయితే, ఈయూ తన కట్టుబాట్లను పాటించడం లేదని ఆరోపిస్తూ ట్రంప్ ఈ నిర్ణయం తీసుకున్నారు. "ఈయూ ఒప్పందాన్ని ఉల్లంఘించింది. ఈ సుంకాల పెంపు ద్వారా అమెరికాకు బిలియన్ల డాలర్ల ఆదాయం రావడమే కాకుండా, విదేశీ కంపెనీలు తమ ఉత్పత్తి కేంద్రాలను అమెరికాకు తరలించేలా ఒత్తిడి పెరుగుతుంది," అని ట్రంప్ స్పష్టం చేశారు. ట్రంప్ నిర్ణయంపై బ్రస్సెల్స్‌లోని ఈయూ ప్రధాన కార్యాలయం తీవ్రంగా స్పందించింది. తాము ఒప్పందానికి కట్టుబడి ఉన్నామని, శాసన ప్రక్రియలో భాగంగా ప్రతి అడుగును వాషింగ్టన్‌కు తెలియజేస్తున్నామని ఈయూ ప్రతినిధి తెలిపారు. అమెరికా ఏ ప్రాతిపదికన ఈ నిర్ణయం తీసుకుందో వివరణ ఇవ్వాలని ఈయూ కోరింది. ఒకవేళ అమెరికా తన మొండివైఖరిని వీడకపోతే, ఐరోపా మార్కెట్‌ను కాపాడుకోవడానికి ప్రతికూల చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. ప్రస్తుతం అమెరికాలో జపాన్, దక్షిణ కొరియా, కెనడా వంటి దేశాల సహకారంతో దాదాపు 100 బిలియన్ డాలర్ల విలువైన ఆటో ప్లాంట్లు నిర్మాణంలో ఉన్నాయి. వాహన తయారీ సంస్థలన్నీ అమెరికాలోనే పెట్టుబడులు పెట్టాలన్నదే ట్రంప్ లక్ష్యంగా కనిపిస్తోంది. అయితే, ఈ వాణిజ్య ఉద్రిక్తతలు పెరిగితే ప్రపంచ సప్లై చెయిన్ దెబ్బతినడమే కాకుండా, ప్రపంచ ఆర్థిక స్థిరత్వం ప్రమాదంలో పడే అవకాశం ఉందని ఆర్థిక నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## RBI కీలక నిర్ణయం భారత్‌కు టన్నుల టన్నుల బంగారం!




రష్యా-ఉక్రెయిన్ యుద్ధం వంటి భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల నేపథ్యంలో దేశాలు తమ విదేశీ బంగారు నిల్వల భద్రతపై ఆందోళన చెందుతున్నాయి. ఈ క్రమంలో భారత రిజర్వ్ బ్యాంక్ తన మొత్తం బంగారంలో 77 శాతం స్వదేశానికి తిరిగి తీసుకువచ్చింది. ఇది కేవలం ఆర్థిక నిర్ణయం కాదు, వ్యూహాత్మక భద్రతా చర్య.అమెరికా ఇరాన్ మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతలు, అలాగే రష్యా ఉక్రెయిన్ యుద్ధం తర్వాత ప్రపంచ దేశాలు తమ విదేశీ ఆస్తుల భద్రతపై కొత్తగా ఆలోచించడం ప్రారంభించాయి. ముఖ్యంగా బంగారు నిల్వల విషయంలో విదేశాల్లో ఉంచడం సురక్షితమా? అనే ప్రశ్న కేంద్ర బ్యాంకులను ఆందోళనకు గురిచేస్తోంది. ఈ నేపథ్యంలో భారత్ సహా అనేక దేశాలు తమ బంగారాన్ని స్వదేశానికి తిరిగి తీసుకువస్తున్నాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తాజాగా విడుదల చేసిన నివేదిక ప్రకారం భారతదేశం వద్ద ఉన్న మొత్తం బంగారు నిల్వల్లో దాదాపు 77 శాతం ప్రస్తుతం దేశీయంగానే నిల్వ ఉంది. మొత్తం 880.52 టన్నుల బంగారంలో సుమారు 680 టన్నులు భారత్‌లో ఉండగా, మిగతా భాగం బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్, బ్యాంక్ ఫర్ ఇంటర్నేషనల్ సెటిల్మెంట్స్ వంటి విదేశీ సంస్థల వద్ద ఉంది. కేవలం ఆరు నెలల్లోనే 104 టన్నులకుపైగా బంగారాన్ని భారత్‌కు తిరిగి తీసుకురావడం ఈ మార్పు వేగాన్ని చూపిస్తోంది. ఇది కేవలం ఆర్థిక నిర్ణయం మాత్రమే కాదు, వ్యూహాత్మక భద్రతా చర్యగా కూడా భావిస్తున్నారు. రష్యాపై పాశ్చాత్య ఆంక్షలు, ఆఫ్ఘనిస్తాన్ విదేశీ ఆస్తుల నిలిపివేత వంటి ఘటనలు, విదేశాల్లో ఉన్న నిధులు రాజకీయ పరిస్థితుల కారణంగా ఎప్పుడైనా నిలిచిపోవచ్చనే భయాన్ని పెంచాయి. అందుకే కేంద్ర బ్యాంకులు తమ బంగారంపై ప్రత్యక్ష నియంత్రణ కలిగి ఉండాలని కోరుకుంటున్నాయి. గతంలో లండన్ వంటి నగరాల్లో బంగారం నిల్వ చేయడానికి ప్రధాన కారణం అంతర్జాతీయ వాణిజ్య సౌలభ్యం. అక్కడి మార్కెట్ల ద్వారా బంగారాన్ని వేగంగా కొనుగోలు చేయడం, అమ్మడం, తాకట్టు పెట్టడం సులభంగా ఉండేది. కానీ ఇప్పుడు భౌగోళిక రాజకీయ పరిస్థితులు మారడంతో, లిక్విడిటీ కంటే సార్వభౌమ భద్రతకు దేశాలు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నాయి. అయితే భారత్ పూర్తిగా విదేశీ నిల్వలను ఖాళీ చేయడం లేదు. అంతర్జాతీయ లావాదేవీలు, అత్యవసర ద్రవ్య అవసరాల కోసం కొంత బంగారాన్ని విదేశాల్లోనే కొనసాగిస్తోంది. అయినప్పటికీ అధిక భాగాన్ని దేశీయ ఖజానాల్లో ఉంచడం ద్వారా ఆర్థిక స్వావలంబనను బలోపేతం చేయాలని ఆర్‌బిఐ వ్యూహాత్మకంగా ముందుకు సాగుతోంది.

# కూతురు చదువు, పెళ్లికి ఇక నో టెన్షన్.. కేంద్రం తెచ్చిన ఈ సూపర్ స్కీమ్ గురించి తెలుసా..?



ఇంట్లో ఆడపిల్ల పుట్టిందంటే సాక్షాత్తు ఆ మహాలక్ష్మి అడుగుపెట్టిందని అర్థం. అయితే ఆ మహాలక్ష్మి పెరిగి పెద్దదై ఉన్నత చదువులు చదవాలన్నా, ఘనంగా వివాహం జరగాలన్నా నేటి కాలంలో ఆర్థిక ప్రణాళిక చాలా ముఖ్యం. కూతురు భవిష్యత్తు గురించి ఆలోచించే ప్రతి తండ్రికి ఒక అద్భుతమైన వరం సుకన్య సమృద్ధి యోజన. కేవలం చిన్న పొదుపుతోనే మీ పాప బంగారు భవిష్యత్తుకు బలమైన పునాది ఎలా వేయవచ్చో తెలుసుకుందాం.తల్లిదండ్రుల కల తమ కూతురును ఉన్నత చదువులు చదివించడం, ఘనంగా వివాహం చేయడం. అయితే పెరుగుతున్న ఖర్చుల దృష్ట్యా ఇప్పటి నుండే సరైన ప్రణాళికతో పొదుపు చేయడం చాలా అవసరం. ఆడపిల్లల ఆర్థిక భద్రత కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అద్భుతమైన పథకమే సుకన్య సమృద్ధి యోజన. . ఇది కేవలం ఒక సేవింగ్స్ అకౌంట్ మాత్రమే కాదు, మీ కూతురు కన్న కలలను నిజం చేసే ఒక ఆర్థిక భరోసా. అత్యధిక వడ్డీ రేటు, పన్ను మినహాయింపు వంటి ఆఫర్స్ ఉన్న ఈ పథకం గురించి పూర్తి వివరాలు తెలుసుకుందాం..

### ఎవరు ఖాతా తెరవవచ్చు?

సుకన్య సమృద్ధి ఖాతాను పుట్టినప్పటి నుండి 10 ఏళ్ల వయస్సు వచ్చే వరకు ఎప్పుడైనా తెరవవచ్చు. తల్లిదండ్రులు లేదా చట్టపరమైన సంరక్షకులు బాలిక పేరు మీద ఈ ఖాతాను ప్రారంభించాలి. ఒక బాలికకు ఒక ఖాతా మాత్రమే అనుమతించబడుతుంది. ఒక కుటుంబంలో గరిష్టంగా ఇద్దరు కుమార్తెలకు ఈ ప్రయోజనం వర్తిస్తుంది. కవలలు లేదా ముగ్గురు పిల్లలు కలిగినప్పుడు ప్రత్యేక మినహాయింపులు ఉంటాయి.

### పెట్టుబడి విధానం: ఎంత పొదుపు చేయాలి..?

ఇది ఒక దీర్ఘకాలిక క్రమశిక్షణతో కూడిన పొదుపు పథకం. ఇందులో పెట్టుబడి పెట్టడం చాలా సులభం. ఖాతా తెరిచిన తేదీ నుండి 15 సంవత్సరాల పాటు మీరు డిపాజిట్లు చేయాల్సి ఉంటుంది. కనిష్టంగా ఏడాదికి రూ. 250 నుండి గరిష్టంగా రూ. 1.5 లక్షల వరకు పెట్టుబడి పెట్టవచ్చు. ఒకేసారి కాకుండా ఏడాదిలో మీకు వీలైనప్పుడు విడతల వారీగా కూడా డబ్బులు జమ చేసే వెసులుబాటు ఉంది.

### ఆకర్షణీయమైన వడ్డీ రేట్లు

ప్రస్తుతం అందుబాటులో ఉన్న స్థిర-ఆదాయ పథకాలలో సుకన్య సమృద్ధి పథకానిదే పైచేయి. ప్రస్తుతం ప్రభుత్వం దీనిపై 8.2శాతం వడ్డీని అందిస్తోంది. వడ్డీని ఏటా చక్రవడ్డీ పద్ధతిలో లెక్కిస్తారు. దీనివల్ల కాలం గడిచేకొద్దీ మీ పెట్టుబడి ఊహించని రీతిలో పెరుగుతుంది. ఇది మార్కెట్ హెచ్చుతగ్గులతో ముడిపడి లేనందున మీ డబ్బుకు పూర్తి భద్రత ఉంటుంది.

### మెచ్యూరిటీ విత్‌డ్రావల్స్

ఇది దీర్ఘకాలిక లక్ష్యాల కోసం రూపొందించబడింది కాబట్టి ఇందులో 21 ఏళ్ల లాక్-ఇన్ పీరియడ్ ఉంటుంది. ఖాతా తెరిచిన 21 ఏళ్ల తర్వాత మెచ్యూరిటీ అవుతుంది. ఒకవేళ బాలికకు 18 ఏళు నిండి వివాహం నిశ్చయమైతే అప్పుడు ఖాతాను క్లోజ్ చేయవచ్చు. కుతూరుకు 18 ఏళ్లు నిండిన తర్వాత ఉన్నత చదువుల కోసం ఖాతాలోని బ్యాలెన్స్‌లో 50శాతం వరకు విత్‌డ్రా చేసుకునే అవకాశం ఉంది.


### పన్ను ప్రయోజనాలు: ౹౹౹ కేటగిరీ


సుకన్య సమృద్ధి పథకం EEE కేటగిరీ కిందకు వస్తుంది. అంటే పెట్టుబడి పెట్టిన మొత్తానికి పన్ను ఉండదు. ఏటా వచ్చే వడ్డీపై పన్ను పడదు. మెచ్యూరిటీ తర్వాత తీసుకునే పూర్తి మొత్తంపై కూడా రూపాయి పన్ను చెల్లించక్కర్లేదు.


### గుర్తుంచుకోవలసిన విషయాలు

సుకన్య సమృద్ధి యోజన అనేది కేవలం పొదుపు మాత్రమే కాదు, మీ కుమార్తె భవిష్యత్తుకు ఒక భరోసా. అయితే ఇది దీర్ఘకాలిక పథకం కాబట్టి, మీకు అత్యవసరంగా కావాల్సిన డబ్బును ఇందులో పెట్టకుండా, భవిష్యత్తు లక్ష్యాల కోసం కేటాయించిన మొత్తాన్ని పెట్టుబడిగా పెట్టడం ఉత్తమం. వడ్డీ రేట్లు ప్రభుత్వం ఎప్పటికప్పుడు సమీక్షిస్తుంది కాబట్టి తాజా రేట్లను గమనిస్తూ ఉండాలి.

# కేవలం 20 నిమిషాల్లో రూ. 1.75 కోట్లు.! లాటరీ, బెట్టింగ్ కాదు ఎలానో తెలిస్తే మతిపోతుంది











మీ ట్రేడింగ్ అకౌంట్‌లో పొరపాటున కోట్లు కనిపిస్తే ఏం చేస్తారు? భయం వేస్తుందా లేక అదృష్టం అనుకుంటారా? మహారాష్ట్రకు చెందిన రాజ్ గురు అనే ట్రేడర్ అకౌంట్‌లో ఒకరోజు అకస్మాత్తుగా రూ. 40 కోట్ల మార్జిన్ ప్రత్యక్షమైంది. ఇది బ్రోకర్ చేసిన చిన్న పొరపాటే అయినా, ఓ వ్యక్తి తన తెలివితేటలతో రూ. 1.75 కోట్ల లాభంగా మార్చుకున్నాడు.

ఈ కేసు 2022లోది.. కానీ లీగల్ బ్యాటిల్‌లో గెలవడానికి నాలుగేళ్లు పట్టింది. ఈ ఏడాది జనవరిలో కథ సుఖాంతమైంది. మరి అదేంటంటే.. స్టాక్ మార్కెట్‌లో ట్రేడింగ్ చేసే ప్రతి ఒక్కరికీ ఒక కల ఉంటుంది.. "ఒక్కసారి పెద్ద మొత్తంలో క్యాపిటల్ చేతికి వస్తే బాగుండు" అని. 2018లో మహారాష్ట్రకు చెందిన రాజ్ గురు అనే సామాన్య ట్రేడర్ విషయంలో ఆ కల నిజమైంది. కాకపోతే అది అతనికి అదృష్టమో లేక విధి ఆడిన వింత నాటకమో అర్థం కావడానికి అతనికి కొంచెం సమయం పట్టింది.

**1 / 5**

ఒకరోజు ఉదయం రాజ్ గురు తన కోటక్ సెక్యూరిటీస్ అకౌంట్ ఓపెన్ చేయగానే, కళ్లు బైర్లు కమ్మే అంకె కనిపించింది. అకౌంట్‌లో ఏకంగా రూ. 40 కోట్ల మార్జిన్ ఉంది! అది సిస్టమ్ లోపమని అతనికి తెలుసు, కానీ ఆ అవకాశాన్ని వదులుకోవాలనుకోలేదు. వెంటనే బ్యాంక్ నిఫ్టీ ఆప్షన్స్‌లో భారీ లాట్ సైజుతో ట్రేడ్ మొదలుపెట్టాడు.

**2 / 5**

మొదటి ట్రేడ్‌లో రూ. 50 లక్షల లాస్! ఏ సామాన్యుడైనా సరే ఆ నష్టానికి వణికిపోయి ట్రేడింగ్ ఆపేస్తాడు. కానీ రాజ్ గురు డీలా పడలేదు. తన ట్రేడింగ్ నైపుణ్యాన్ని నమ్ముకుని రెండో ట్రేడ్ చేశాడు. ఫలితం? కేవలం 20 నిమిషాల్లో రూ. 2.25 కోట్ల ప్రాఫిట్! నెట్ ప్రాఫిట్ రూ. 1.75 కోట్లు.

**3 / 5**

లాభం రాగానే బ్రోకరేజ్ సంస్థ అలర్ట్ అయ్యి మార్జిన్ బ్లాక్ చేసింది. "ఆ ప్రాఫిట్ మాది, అది మా సిస్టమ్ తప్పిదం వల్ల వచ్చింది" అని కోటక్ వాదించింది. కానీ రాజ్ గురు వెనక్కి తగ్గలేదు. "సిస్టమ్ తప్పు మీది కావచ్చు, కానీ ట్రేడ్ చేసింది నేను, రిస్క్ తీసుకుంది నేను. నష్టం వస్తే మీరేం చేసేవారు?" అని ప్రశ్నించాడు. ఈ వివాదం బొంబాయి హైకోర్టుకు చేరింది.

**4 / 5**

కోర్టులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాజ్ గురు తరపున అద్భుతంగా వాదించారు. ట్రేడింగ్ అనేది హ్యాకింగ్ కాదు, అది ఒక నైపుణ్యం అని స్పష్టం చేశారు. మార్కెట్‌లో 99 శాతం మంది నష్టపోతుంటే, తన టాలెంట్‌తో ప్రాఫిట్ సంపాదించిన రాజ్ గురుకు ఆ డబ్బు చెందాలని కోర్టు తీర్పునిచ్చింది. రూ. 1.75 కోట్లు అతనికి చెల్లించాలని కోటక్ సెక్యూరిటీస్‌ను ఆదేశించింది. ఇది కేవలం ఒక ట్రేడర్ విజయం మాత్రమే కాదు, వ్యవస్థలోని లోపాలను ప్రశ్నించిన ఒక సామాన్యుడి ధైర్యానికి నిదర్శనం అని బిజినెస్ నిపుణులు అన్నారు.

## సామాన్యుడికి షాకింగ్ న్యూస్.. కేంద్రం చెబుతున్నది నిజమవుతుందా?




ఒకవేళ పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగితే, అది రవాణా రంగంపై నేరుగా ప్రభావం చూపుతుంది. తద్వారా నిత్యావసర వస్తువులు, కూరగాయల ధరలు కూడా పెరిగే అవకాశం ఉంది. ఇది సామాన్యుడి బడ్జెట్‌ను తలకిందులు చేస్తుంది. ఈ ధరల పెంపుపై ప్రభుత్వం అధికారిక ప్రకటన అంతర్జాతీయ మార్కెట్‌లో ముడిచమురు ధరల పెరుగుదల నేపథ్యంలో, దేశీయంగా ఇంధన ధరల పెంపు అనివార్యమని ప్రభుత్వ వర్గాల నుంచి అందుతున్న సమాచారం ప్రజల్లో ఆందోళన కలిగిస్తోంది. గత కొంతకాలంగా స్థిరంగా ఉన్న పెట్రోల్, డీజిల్ ధరలు త్వరలోనే పెరిగే అవకాశం ఉందని సంకేతాలు వెలువడుతున్నాయి.

### ధరల పెంపునకు గల కారణాలు:

ముడిచమురు ధరల పెరుగుదల: అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడ్ ఆయిల్ ధరలు పెరగడం వల్ల చమురు శుద్ధి సంస్థల పై అదనపు భారం పడుతోంది. డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ పడిపోవడం వల్ల చమురు దిగుమతులు మరింత ఖరీదైనవిగా మారుతున్నాయి.

భూరాజకీయ ఉద్రిక్తతలు: గ్లోబల్ మార్కెట్‌లో జరుగుతున్న భౌగోళిక రాజకీయ మార్పులు చమురు సరఫరాపై ప్రభావం చూపుతున్నాయి.

### ప్రభుత్వ వర్గాల వాదన

ప్రభుత్వ వర్గాల నుంచి అందుతున్న సమాచారం ప్రకారం, ధరల పెంపును ప్రస్తుతానికి తోసిపుచ్చలేము. ధరలను పెంచకుండా ఎంతకాలం నియంత్రించగలమనేది చమురు సంస్థల ఆర్థిక పరిస్థితిపై ఆధారపడి ఉంటుందని వారు పేర్కొంటున్నారు. వినియోగదారులపై భారం తగ్గించేందుకు పన్నుల తగ్గింపు వంటి చర్యలను ప్రభుత్వం ఆలోచిస్తున్నప్పటికీ, అంతర్జాతీయ పరిస్థితులు అనుకూలించకపోతే ధరల పెంపు అనివార్యం కావచ్చు.

### సామాన్యుడిపై ప్రభావం

ఒకవేళ పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగితే, అది రవాణా రంగంపై నేరుగా ప్రభావం చూపుతుంది. తద్వారా నిత్యావసర వస్తువులు, కూరగాయల ధరలు కూడా పెరిగే అవకాశం ఉంది. ఇది సామాన్యుడి బడ్జెట్‌ను తలకిందులు చేస్తుంది. ఈ ధరల పెంపుపై ప్రభుత్వం అధికారిక ప్రకటన చేయనప్పటికీ, అంతర్జాతీయ పరిణామాలు చూస్తుంటే వాహనదారులకు భారం తప్పేలా లేదు. ప్రభుత్వం పన్నులు తగ్గించి ఉపశమనం కలిగిస్తుందో లేదో వేచి చూడాలి.

## గ్యాస్ సిలిండర్ బుకింగ్‌లో కొత్త రూల్స్ ఇక నుంచి అలా చేస్తే కుదరదు మరింత కఠినతరం!




ఇప్పుడు వినియోగదారులు వాట్సాప్‌ఎవెబ్‌సైట్ లేదా మొబైల్ యాప్ ద్వారా బుకింగ్ చేయడాన్ని కంపెనీలు ప్రోత్సహిస్తున్నాయి. గ్యాస్ ఏజెన్సీకి వెళ్లాల్సిన అవసరం లేకుండా డిజిటల్ పద్ధతుల్లోనే చెల్లింపులు చేసే వెసులుబాటును మరింత సరళతరం చేశారు..ప్రతి నెలా మొదటి తేదీన చమురు కంపెనీలు గ్యాస్ ధరలు, పంపిణీ నిబంధనలను సమీక్షిస్తుంటాయి. ఈ క్రమంలో 2026 మే 1 నుండి ఇండేన్‌భారత్ గ్యాస్ , హెచ్‌పి గ్యాస్ వినియోగదారులకు సంబంధించి కొన్ని కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. సాధారణంగా ప్రతి నెల 1న గ్యాస్ సిలిండర్ ధరలు మారుతుంటాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరల ఆధారంగా వాణిజ్య మరియు గృహ అవసరాల సిలిండర్ ధరలలో సవరణలు జరిగాయి. ప్రస్తుత నెలలో వాణిజ్య సిలిండర్ల ధరల్లో కొంత మేర మార్పు ఉండే అవకాశం ఉంది.

### 2. డెలివరీ అథెంటికేషన్ కోడ్ (DAC):

సిలిండర్ బుకింగ్ చేసినప్పుడు మీ రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌కు వచ్చేలేదా ణాూజ ఇప్పుడు మరింత తప్పనిసరి చేశారు. డెలివరీ బాయ్ వచ్చినప్పుడు ఈ కోడ్ చెబితేనే సిలిండర్ అందజేస్తారు. దీనివల్ల బ్లాక్ మార్కెటింగ్ తగ్గుతుందని ప్రభుత్వం భావిస్తోంది.

పెట్రోల్, డీజిల్ ధరలు.. అనుకున్నదొక్కటి.. అయ్యిందొక్కటి..

### 3. కేవైసీ (ఖీజ) అప్‌డేట్:

చాలా కాలంగా గ్యాస్ కనెక్షన్ వాడుతున్న వారు, ఆధార్, ఈ-కేవైసీ పూర్తి చేయని వారి కోసం నిబంధనలు కఠినతరం చేశారు. కేవైసీ అసంపూర్తిగా ఉంటే సబ్సిడీ ఆగిపోయే ప్రమాదం ఉంది. మే నెలలో దీనిపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించే అవకాశం ఉంది.

### 4. బుకింగ్ యాప్స్, పోర్టల్స్:

ఇప్పుడు వినియోగదారులు వాట్సాప్ (ఔష్టఖ్రూజాజూ), వెబ్‌సైట్ లేదా మొబైల్ యాప్ ద్వారా బుకింగ్ చేయడాన్ని కంపెనీలు ప్రోత్సహిస్తున్నాయి. గ్యాస్ ఏజెన్సీకి వెళ్లాల్సిన అవసరం లేకుండా డిజిటల్ పద్ధతుల్లోనే చెల్లింపులు చేసే వెసులుబాటును మరింత సరళతరం చేశారు.

మీరు చేయవలసినవి:

మీ గ్యాస్ కనెక్షన్‌కు మొబైల్ నంబర్ లింక్ అయ్యిందో లేదో సరిచూసుకోండి.